కర్నూలు | నంద్యాల వార్త

24 మార్చి 2023 శుక్రవారం పేజీలు 4

అశ్వవాహనసేవపై ఉత్సవమూర్తులు

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త

ఉగాది మహోత్సవాలలో భాగంగా గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు అశ్వవాహనసేవ, అమ్మవారికి భ్రమరాంబాదేవి నిజాలంకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వాహనసేవలో భాగంగా శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవవాహనంపై వేంచెబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది. అశ్వవాహనాదీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన సమస్యలు తీరిపోతాయని, సంతానార్థులకు సంతానం కలుగుతుందని చెప్పబడుతోంది.

నిజాలంకరణ: ఉగాది మహోత్సవాలలో చేయబడుతున్న అలంకారంలో భాగంగా ఈ సాయంకాలం శ్రీఅమ్మవారి

ఉత్సవమూర్తిని భ్రమరాంబాదేవి నిజాలంకరణ స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. అష్టభుజాలు కలిగిన ఈ దేవి శూలం, బాకు, గద, ఖడ్గం, విల్లు, డాలు, పరిగ మొదలైన ఆయుదాలను ధరించి జగనా్మతగా దర్శనమిచ్చింది. అమ్మవారి నిజాలంకరణ దర్శనం వలన సమస్యలన్ని తోలగిపోతాయి, సకల శుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. కాగా పూజాదికాల తరువాత ఆలయప్రాంగణంలో ప్రదక్షణగా ఉత్సవమూర్తులకు ప్రాకారోత్సవం నిర్వహించడం జరిగింది. సాయంకాలం జరిగిన ప్రాకారోత్సవంతో ఉగాది ఉత్సవాలు ముగిసాయి.

ఎమ్మెల్సీగా అనురాధ గెలుపు..!

- వైసీపీలో అంతర్మథనం
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఘనవిజయంకు నిదర్శనం : మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల విద్య, మార్చి 23, ప్రభాతవార్తః

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంచలనం నమోదు అయింది. టిడిపి తరపున బరిలోకి దిగిన పంచుమర్తి అనురాధకు 23 ఓట్లు రావడంతో విజయం సాధించింది. దేవుడి స్ట్రీట్ 23వ తేది 2023 సంవత్సరం 23 ఓట్లతో టిడిపి అభ్యర్థి ఘనవిజయం సాధించడం దెబ్బ అదుర్స్ కదా అంటూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఈగెలుపు ప్రజాస్వామ్యానికి మలుపు అంటూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు 175 స్థానాల్లో గెలుపొందేందుకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. విజయవాడ మాజీ మేయర్ చేనేత అడపడుచు టిడిపి కుటుంబ సభ్యురాలు పంచుమర్తి అనురాధకు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ సీటు ఇచ్చినప్పుడే గెలుపు తథ్యమని చెప్పారని అందుకు అనుగుణంగా ఈగెలుపు సాధ్యమయిందన్నారు. వైసీపీ నాయకులు టిడిపి 23 సీట్లే గెలిచిందని ఏద్దేవా చేశారని అందులో నలుగురిని వైసీపీ వైపు తిప్పుకున్నా చివరికి అదే 23 ఓట్లుతో మీ ఓటమి మా గెలుపు ఇదేకదా దేవుడి స్క్రీప్ట్ అంటే జగన్ అంటూ ఏద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మనం చూసుకుంటే 2019ఎన్నికల సమరంలో తెదేపా 23సీట్లు గెలిచినా..నలుగురు ఎమ్మెల్యేలు తెదేపాకు బాయ్ చెప్పి వైసిపిలో ఉన్నారు. అంటే ఇక్కడ 19మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు ఈ మధ్య వైకాపాలో నుంచి ఆనం,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాలకపక్షం నుంచి బయటకు వచ్చి వైకాపా పాలన పట్ల చట్టసభల్లో అసమ్మతితో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత చూపించారు. ఈ మేరకు తెదేపాకు మరో రెండు కలిసి 21వచ్చినట్లు అనుకున్నా గెలవడానికి మరొక్క ఓటు అవసరం ఇక్కడే తెదేపా అధినాయకుడు చంద్రబాబు పద్మవ్యూహం రచించి..పాలకపక్షం నుంచి చాలామంది ఎమ్మెల్యేలు అసమ్మతితో,పాలనా వైఫల్యంతో ఎంతోమంది ఉన్నారని గ్రహించిన బాబు ఇంకో ఓటు తనకు పడితే ఎమ్మెల్సీ మనదే గెలిచినా..ఓడినా..మనకు పోయేదేమీలేదు..అనే కోణంలో తెదేపా తరపున అభ్యర్థిని నిలిపారు. వైకాపా విషయానికి వస్తే 151+4+1 తెదేపా నుంచి వల్లభనేని వంశీమోహన్,మద్దాలి గిరిధర్,కరణం బలరామకృష్ణమూర్తి, వాసుపల్లి గణేష్ కుమార్,జనసేన నుంచి రాపాక వరప్రసాద్ రావులు బయటకు వచ్చి వైకాపా నీడలో ఉన్నారు. ఇందులో వైకాపా నుంచి ఆనం,కోటంరెడ్డి ఓట్లు తీసినా మొత్తం 156-2=154మంది వైకాపా బలం ఉన్నట్టు పాలక పక్షం గ్రహించి 7కి 7స్థానాలు మనదే అనే మత్తులో ఉంది. నిజానికి ఇక్కడ 22ఇంటు7=154వైకాపావి ఒక్క ఓటు చీలకుండ ఓటు పడితే ఏదుకు ఏదు ఎమ్మెల్సీలు వైకాపా కైవసం చేసుకుంటుంది. కాని..7పాలక పక్షానికి సంబంధించిన ఏ ఒక్క ఎమ్మెల్యే ఓటు అటునుంచి ఇటు తెదేపాకు పడుతుందని పాలకపక్షం గ్రహించలేకపోయింది. మొన్న జరిగిన పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ఓట్లు వేసి మూడుకు మూడు ఎమ్మెల్సీ స్థానాలు తెదేపా గెలుచుకున్నా నేతల మాటల్లో అక్కడ ఓటు వేసింది విద్యావంతులు. అందులో విద్యార్థి సంఘం నాయకులు,ప్రభుత్వ ఉద్యోగులు వగైరా వగైరా అంటూ పిట్టకథలు చెప్పి ఓటమిని తప్పించారు..తప్పించుకున్నారో కానీ..?

• వివరాలు 2లో

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యుల ఏడు స్థానాలకు సంబంధించి ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల పోలింగ్ గురువారం వెలగపూడి అసెంబ్లీలో జరిగిన విషయం పాఠకులకు,ప్రజలకు విధితమే. ఈ ఎన్నికల బరిలో వైకాపా 7స్థానాల బరిలో తెదేపా తరుపున పంచుమూర్తి అనురాధ 1 స్థానం బరిలో నిలిచి తలపడి కలబడ్డారు. నిజానికి ఈ ఎన్నికల సమరంలో ఎమ్మెల్సీ తరుపున అభ్యర్థిగా నిలిచిన ఒక వ్యక్తి గెలవాలంటే 22మంది ఎమ్మెల్యేలు ఓటు వేయాలి. ఫలితం చూస్తే తెదేపా తరపున బరిలో దిగిన అనురాధ విజయకేతనం ఎగురవేశారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉందంటే ఇది సర్వసాధారణ విషయం. పాలకపక్షానికి సంబంధించిన నాయకులే ప్రభుత్వంపై వ్యతిరేకత చూపుతు న్నారంటేనే విచిత్రం. 23సీట్లతో గెలిచి, ఓడిన తెదేపాకు 2023ఎమ్మెల్సీ ఓటింగ్‌లో 23వ తేదీన అదే 23మంది గెలిపించారంటే.. ఇది అధికార పార్టీ ప్రజల నుంచే కాదు పై నుంచి కింద వరకు పాలకపక్షమే ఉన్నా అధికార పార్టీ ఓటమి పాలైందంటే ఇదేం ఖర్మ కాదా..అంటూ వైనాట్ వైనాట్.. అంటూ నెట్టింట్లో వైరల్ అవుతుంది.

ఫలించిన చంద్రబాబు..

ఆదోని, ప్రభాతవార్త :

పద్మవ్యూహం..!

- వైకాపా నేతలకు షాక్..
- తెలుగుదేశం నాయకుల రాక్..

నెలవంక తొంగి చూసింది..!

- సమత మమత సమ్మిళితమే రంజాన్..
- నేటి నుంచి 30 రోజుల పాటు ముస్లీంలు ఉపవాస దీక్షలు..

ఆకాశంలో నెలవంక కనిపించింది.. ముస్లీంలకు రంజాన్ మాసం ప్రారంభమయింది..సమత, మమతల సమ్మిళితాన్ని చాటిచెప్పే అతి పవిత్రమైన పండుగ రంజాన్.. ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించడంతో ముస్లీంలు ఈ నెలను పవిత్రంగా భావిస్తారు..



కోసిగి, మార్చి 23, ప్రభాతవార్త :

రంజాన్ ఉపవాస దీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతాయి..ఈ సందర్భంగా జిల్లాలోని పలు మసీదులు ప్రత్యేక నమాజ్‌లకు ముస్తాబయ్యాయి.. ప్రపంచంలోని ముస్లీంలు అతి పవిత్రంగా, అత్యంత శ్రద్ధలతో జరుపుకునే పండుగ రంజాన్ వేడుక.. నెలవంక దర్శనంతో దీక్షలు చేపట్టి తిరిగి 30 రోజుల అనంతరం నెలవంక దర్శనంతో దీక్షలను విరమిస్తారు.. నెలరోజుల పాటు ఉపవాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం కావడంతో ఈ ఏడాదిలో వచ్చే ఒకరాత్రి వెయ్యి నెలల కంటే శ్రేష్టమైనదిగా భావిస్తారు.. రంజాన్ మాసం అంటే ఇది బాహ్య సౌందర్యాలకు తావివ్వక, ఆత్మ సౌందర్యానికి పట్టం కట్టే అరుదైన పండుగ.. ఒక మహత్తరమైన వేడుక.. ఎద నిండా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే సంతోషాలు నిండుగ.. సంబరాల వేదిక.. వ్యక్తిని అతని వ్యక్తిత్వాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతరమైన ఆధ్మాత్మిక మార్గం.. నెలరోజుల పాటు ఉపవాసం ఉన్న వారిలో సప్త వ్యసనాలను తొలగించి ఇతరుల పట్ల దయ, కరుణ, ప్రేమ, వాత్సల్యాలను పెంపొందిస్తాయని నమ్ముతారు.. ఉపవాసదీక్ష మానసిక, శారీరక, ఆధ్యాత్మిక వికాసానికి దోహద పడుతుంది.. ఒక్కమాటలో చెప్పాలంటే సాధారణ వ్యక్తి జీవితాన్ని సమాజానికి ఉపయోగపడే సద్గుణాలను నింపఇ సోదర భావాన్ని కలిగిస్తుంది.. ఇదే ఇస్లాం మూల సూత్రాల్లో ప్రధానమైన లక్ష్యం.. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు ముస్లీంలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలను పాటిస్తారు.. అల్లాకు దీక్షాపరుడి మధ్య ఉన్న అతి రహస్యమైన దీక్షగా దీనిని పేర్కొంటారు.. నెలరోజుల పాటు ఉపవాసం ఉండేవారు కఠోరమైన దీక్షతో దీక్షలను చేపట్టాలి.. చెడు మాట్లాడటం, చెడు వినడం, ఇతరులను దూషించడం వంటి పనులు చేయకూడదు. దైవ సన్నిధిలోనే నిత్యం గడుపుతూ ఉండాలి.. తెల్లవారు జామున సహరి.. సాయంత్రం ఇఫ్తార్‌తో ఉపవాస దీక్ష ముగుస్తుంది.. ఈ మధ్య కాలంలో ఎటువంటి పదార్థాలను స్వీకరించకూడదు.. పచ్చి మంచినీళ్లు సైతం ముట్టుకోకుండా ఈ పవిత్రమైన, కఠోరమైన దీక్షను పాటించాల్సి ఉంటుంది.. ప్రతి రోజు ఐదుపూటలు నమాజ్ చేయడంతో పాటు రాత్రి వేళల్లో తరావీహ్ నమాజ్‌ను తప్పనిసరిగా పాటించాలి.. ఈ నెలలో చేసే నమాజ్‌లకు పవిత్ర కార్యాలకు ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని పవిత్ర ఖురాన్ పేర్కొంటోంది.. ప్రతి ముస్లీం విధిగా రంజాన్ ఉపవాస దీక్షలు పాటించాలని తెలుపుతోంది.. తప్పనిసరి అయితే తప్ప దీక్షను విరమించకూడదన కూడా ఖురాన్ తెలుపుతోంది.. ఉపవాసం ఉండగల శక్తి ఉన్న ప్రతి ఒక్కరు దీక్షలు పాటించాలని పవిత్ర గ్రంధం తెలుపుతోంది.. రంజాన్ నెలలో ఉపవాసం ఉండే వారికి సమాజ సేవ పట్ల అంకితభావం, నిరుపేదల పట్ల సేవ చేయాలనే సంకల్పం, సన్మార్గంలో నడిచే ఒక అద్భుత అవకాశం ఈ ఉపవాసాల దీక్షల వల్ల కలుగుతుందని చెబుతారు.. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలోని పలు మసీదులు అందంగా ముస్తాబు చేస్తున్నారు..

ఇంటర్ పరీక్షల్లో 21 మంది విద్యార్థులు డీబార్

- సెల్ఫ్ సెంటరే కారణమా?

నంద్యాల విద్య, మార్చి 23, ప్రభాతవార్తః

ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో రోజుకోక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతిరోజు డీబార్‌లు, మాస్ కాపీయింగ్‌లతో విద్యార్థులు బుక్ అవుతున్నారు. గురువారం మొదటి సంవత్సరం పరీక్షల్లో 21 మంది విద్యార్థులు మాస్ కాపీయింగ్, మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడుతూ డీబార్ అయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 124 పరీక్ష కేంద్రాల్లో జనరల్ ఓకేషనల్ విద్యార్థులు 32,155 మంది ధరఖాస్తు చేసుకోగా 31,120 మంది పరీక్షలకు హాజరయ్యారు. 1035 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డీబార్ అయిన విద్యారు్థల్లో మద్దికెర మోడల్ స్కూల్ నుంచి ఒకరు, ఆస్పరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 మంది, తుగ్గిలి

ఎఎస్ జూనియర్ కళాశాలలో 12 మంది, ఆలూరు మోడల్ పాఠశాలలో 3 మాస్ కాపీయింగ్‌కు పాల్పడ్డారు. ఆఐఓ 5, డివిఇఓలు 9, హెచ్‌పిసిలు 6, డిఇసిలు 5, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు 29, సిట్టింగ్ స్క్వాడ్‌లు 12, కస్టోడియన్ అధికారులు 29 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సెల్ఫ్‌సెంటర్ కారణంగా విద్యార్థులు అక్రమాలకు పాల్పడుతున్నారన్న అరో పణలు వినిపిస్తున్నాయి. నంద్యాల జిల్లాకు సంబంధించి డివిఇఓ సునీత పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

పెండింగ్ కేసుల దర్యాప్తు.. త్వరగా ముగించాలి

- పోలీసు స్టేన్లను అకస్మిక తనిఖీ

వెలుగోడు,మార్చి 23,ప్రభాతవార్త:

పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరగా ముగించాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎస్పీ ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు, బండ ఆత్మకూరు పోలీసు స్టేన్లను ఆకస్మి తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని, చట్ట పరిధిలో సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మహిళల రక్షణ కొరకు నూతనంగా ప్రవేశపెట్టిన దిశ యాప్ పట్ల మహిళల్లో అవగాహాన కల్పించి రిజిస్ట్రేషన్ చేయించాలని ఎస్పీ తెలిపారు. పిడిఎస్ రైస్, గుట్కా, జూదాలు వంటి అసాంఘిక కార్యాకలాపాలపై ప్రత్యే నిఘా పెట్టి అరికట్టాలని ఆదేశించారు. వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను పరిశీలించి సంభంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజ్ చేయాలన్నారు. ప్రజలతో పోలీసులు మైత్రిభావం పెంపోందే విధంగా నడుచుకోవాలని, శాంతి భద్రతల విషయంలో రాజపడకుండా పనిచేయాలని, సైబర్ నేరాల పైన ప్రత్యేక దృష్టి ఉంచాలని, సైబర్ నేరాలపై స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మహిళా పోలీసులు వాలెంటీర్స్ ద్వారా అవగాహాన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ నేరాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను చేదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు ఎస్సై జగన్‌మోహాన్ పాల్గొన్నారు.

వడగండ్ల వర్షాలకు రైతు కుదేలు అయ్యాడు అదుకోండి

: అసెంబ్లీలో యంయల్ఎ కాటసానిరామిరెడ్డి

కోవెలకుంట్ల,మార్చి 23,ప్రభాతవార్త :

అకాలం వర్షములో వడగండ్ల కుడవడముతో దేవానికి వెన్ను ముఖ అయిన రైతన్న కుదేలు అయ్యాడు అదుకోవాలని అసెంబ్లీ బరె్జట్ సమావేషాల్లో యంయల్ఎ కాటసానిరామిరెడ్డి ప్రభుత్వాని కోరారు. గత గత వారంలో రోజుల నుండి ఎపి బర్జెట్ సమావేషాలు వాడి వేడినగా సాగుతున్నాయి. అందులో బాగంగా గురవారము జరిగిన సమావేషములో బనగానపల్లె యంయల్ఎ కాససాని రామిరెడ్డి రైతులను అదుకోవాలని వ్వవసాయ మంత్రిని కోరారు. ఈనెల 16వ తేదిన అనుకో కుండా కురిసిన అకాలం వర్షము వడగండ్ల పడ్డాయని చెప్పారు. దీనితో రైతులు సాగు చేసిన మిర్చి,మొక్క జొన్న,రబీ వరి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని చెప్పారు. ముఖ్యంగా మిర్చి. మొక్క జొన్నకు పార నష్టము వాటిల్లిందని చెప్పారు

రైతులు వందలాది ఎకరాల్లో మిర్చి మొక్క జొన్న తన నియోజ్క వర్గంలోని సాగు చేశారని చెప్పారు. రైతులు ఎకరానికి రూ 5లక్షలు దాకా పట్టుబడి పెట్టి మిర్చిని సాగు చేశారని చెప్పారు. అయితే 16వ తేదిన కురిసిన వడగండ్ల వానకు రైతులు పండించి కల్లాల్లో అలాగే కొందరు పొలంలోనే అరుబెట్టికున్న సమయంలో రాత్రి అనుకోకుండా వడగండ్ల వాన కురిసిందని చెప్పారు. బారిగా కురిసిన వందగండ్ల వర్షానికి రైతులు పండించి చేతికి వచ్చిప పంట మొత్తం వర్షార్పణము అయిందని చెప్పారు. వారిని వెంటనే అదుకోవాలని అసెంబ్లీలో స్పీకరు ద్వారా వ్యవసాయ మంత్రిని కోరారు. దీనితో స్పందించిన మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి సమాదానము ఇస్తు వడగండ్ల అకాల వర్షాలకు దెబ్బతిన పంటలను వాటిని సాగు చేసిన రైతు జాబితాను తయారు చేయాలని అదేశారు జారీ చేశామని చెప్పారు. అలాగే పంటల నష్టమే కాకుండా పంటభీమాను సైతము వైయస్అర్ ప్రభుత్వం వచ్చిన పిదప రైతు వేసిన పంటకు భీమా మొత్తం ఉచితంగా ప్రభుత్వం ఇన్సురెన్సు కంపెనీ లకు కట్టడము జరుగుతుందని కాబట్టి వడగండ్ల వానకు నష్టపోయిన ప్రతి రైతును అదుకుంటామని సమాదానము ఇచ్చారు.

శ్రీశైల మల్లన్న నీచెంత..

కంచే చేను మేస్తుందా..!?

: నిరుపేదల గుడిసేలే స్వాహకు సన్నద్ధమా...?
: కాలిగుడిసే వేసై బినామిపాగా...?

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త :

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మల్లన్న చెంతనే కంచే చేను మేస్తుందా...! నిరుపేదల గుడిసెలే స్వాహ చేసేందుకు కొందరు అధికారులే సన్నద్ధం అవుతున్నారా..? నీ చెంత ఇదేమి చోద్యం మల్లన్న.. మరణించినా,ఊరు విడిచి వెళ్లిపోయినా గుడిసేలే వీరి లక్ష్యమా...? పైకే కొందరు సార్లమని చెప్పుకుంటూ అదును దోరికితే సుమా...! గుట్టు చప్పుడు కాకుండా లోలోపల సర్దుకుందామనే రితిగా వ్యవహరిస్తూన్నారని క్షేత్రంలో చర్చానీ యాంశంగా మారింది. బీమశంఖర మఠం, గంటామఠం ప్రాంతాల్లో నిరుపేదలైన వారు నివసించి మరణించిన ఇళ్లు,ఊరు విడిచి వెళ్లిన వారు ఇండ్లను సైతం కొందరు బినామీలా ద్వారా స్వతం చేసుకునేందుకు విశ్వప్రయాత్నలు చేయడం జరుగుతుందని పుకార్లు శికార్లు చేస్తున్నాయి. మల్లన్నకు చేరువలోనే ఉంటూ కొందరు అక్రమార్జనే ధ్యేయంగా అడ్డదారులు తొక్కుతూ వెనుకేసుకుంటున్నారనే ఆరోపణలో క్షేత్రంలో వెల్లువేత్తుతున్నాయి. కాలిగుడిసా... వేశై పాగా అన్నచందంగా వ్యవహరి స్తున్నారని విమర్శలు వేల్లువేత్తుతుండడం గమనార్హం. క్షేత్రంలో తప్పోప్పులను చక్క బెట్టాల్సిన వారే పక్కదారిని అలోచించడ మంటే ఇక చేసేదేముంది అంటున్నారు క్షేత్రవాసులు. కాలి గుడిసెలను బినామిల ద్వారా స్వాదినం చేసుకోవాలని ప్రయత్నించే అక్రమార్కుల మాట శ్రీశైలం రెవినూ్యవిభాగం అదికారుల చెవున పడ్డాట్టా...? లేక పడనట్టా...? లేక సమాచారం తెలిసి కూడా మన సార్లేలే అంటూ చూసిచూడనట్లు వ్యవహరిస్తు న్నారా..? అనేది వెలుగు చూడాల్సి ఉంది. ఈ విషయంపై అక్రమార్కుల కదలికలను ఓ కంట కనిపెడుతున్న కొందరు దేవదాయశాఖ ఉన్నతాదికారులకు కూడా పిర్యాదులు పంపేందుకు సన్నద్ధం అవుతునట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికి కాలిగుడిసేలు బినామి అక్రమార్కుల పాలుకాకుండా దేవస్థానంలోని రెవిన్యూ విబాగం వారు సమగ్ర దర్యాప్తు జరిపి అనంతరం వాస్తవాలను నిర్ధారించుకోని దేవస్థానం కాతాలో స్వాదినం చేసుకుంటే బాగుటుందని దేవస్థానంలోని కొందరు అబిప్రాయం వెల్లబుచ్చుతున్నారు.

దేవస్థానం ఈఓ లవన్న వివరణ:- గుడిసేలను బినామీల ద్వార కొందరు స్వాదినం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న విషయంపై శ్రీశైలందేవస్థానం ఈఓ సుద్దకుంట లవన్నను ప్రభాతవార్త చరవాణి ద్వారా విషయంను తెలియపరచగా విషయం అయితే తమ దృష్టికిరాలేదని విషయంపై తమ సిబ్బందితో విచారించడం జరుగుతుందని తెలిపారు.

పత్తికొండ సమస్యలపై.. సిఎంకు వివరించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కోటా ఎంఎల్‌సికి వెలగపూడిలో ఓటు వేసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి..

వెలు ర్తి,మార్చి23,ప్రభాతవార్త : ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పత్తికొండ నియోజకవర్గ సమస్యలపై పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి చర్చించారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో గురువారం ఆమె సిఎం జగనన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలను ఆమె సిఎంకు విన్నవించారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న సిఎం జగనన్న సానుకూలంగా స్పందించారు. పత్తికొండ అభివృద్ధికి తన సహాయసహకారాలు అందిస్తామని ఎమ్మెల్యేతో సిఎం అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోటాలో ఖాళీ అయిన 7 ఎమ్మెల్సీ స్థానాలకు వెలగపూడిలోని శాసనసభ ప్రాంగణం హాల్‌నెంబర్1లో తమ ఓటు హక్కును ఎమ్మెల్యే శ్రీదేవి వినియోగించుకున్నారు.

ఫలించిన చంద్రబాబు పద్మవ్యూహం..!

తరువాయి.. ఈ ఎన్నికల బరిలో గెలవడానికి పాలకపక్షానికే 100కు వంద శాతం,100శాతం ఓటింగ్ జరిగిన అవకాశం ఉన్నా ఇంటి దొంగను ఈశ్వరుడైనా కనిపెట్టలేడు అన్న చందంగా పాలకపక్షం మరొక్కసారి దున్నపోతు గంభీర్యం ప్రదర్శించింది. ఫలితం చూస్తే తెదేపా తరపున బరిలో దిగిన అనురాధ విజయకేతనం ఎగురవేశారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉందంటే ఇది సర్వసాధారణ విషయం. పాలకపక్షానికి సంబంధించిన నాయకులే ప్రభుత్వంపై వ్యతిరేకత చూపుతున్నారంటేనే విచిత్రం. 23సీట్లతో గెలిచి,ఓడిన తెదేపాకు 2023ఎమ్మెల్సీ ఓటింగ్‌లో 23వ తేదీన అదే 23మంది గెలిపించారంటే..ఇది అధికార పార్టీ ప్రజల నుంచే కాదు పై నుంచి కింద వరకు పాలకపక్షమే ఉన్నా అధికార పార్టీ ఓటమి పాలైందంటే ఇదేం ఖర్మ కాదా.. అంటూ వైనాట్ వైనాట్..అంటూ నెట్టింట్లో వైరల్ అవుతుంది. 2024లో వైకాపా పరిస్థితి ఏంటని సొంత వైకాపా నాయకులు,రాజకీయ విశ్లేషకులు హవ్వా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. 2024 ఎన్నికల బరిలో ప్రజలు,పాలక పక్షానికి సంబంధించిన నాయకులు భవిష్యత్తులో ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారో..అసలు ఏం జరుగుతుందో..?అసలు మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా దుష్టచతుష్టయం..మన సొంత వర్గంలో ఉన్నారా..?ప్రజల్లో ఉన్నారా..?అనే కోణంలో ప్రభుత్వం జల్లడేసి వెతికే పరిస్థితి వచ్చిందనే విషయం సొంత వర్గంలో బహిరంగ చర్చగా మిగిలింది. మున్ముందు 2024ఎన్నికల బరిలో పాలకపక్షం వైపు ఎవరుంటారో..?ఎంతమంది ఉంటారో..? పాఠకులు,ప్రజలు వేచిచూడాల్సిందే మరి..?

భగత్ ఉద్యోగ గ్యారెంటీ పథకాన్ని అమలు చేయాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

బేతంచెర్ల,మార్చి23,ప్రభాతవార్త: భగత్‌సింగ్ జాతీయ ఉద్యోగ గ్యారెంటీ పథకాన్ని తీసుకునివచ్చి యువత కోసం అమలు చేయాలని నంద్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి రంగనాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భగత్‌సింగ్ 92వ వర్ధంది సందర్భంగా గురువారం స్థానిక శేషారెడ్డి హైస్కూల్ ఆవరణంలో సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ కుమార్,ప్రదీప్,దస్తగిరిల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగనాయుడు విద్యార్థులను,యువతను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23ఏళ్లలోనే భగత్‌సింగ్ ఉరి తాడును ముద్దాడడాన్నారు.మార్చి 23న భగత్‌సింగ్‌తోపాట్ రాజ్‌గుర్ సుఖ్‌దేవ్‌లను ఆంగ్లేయులు ఉరి తీయడం జరిగిందన్నారు.దేశంలో జరుగుతున్నా ఆంగ్లేయుల అరాచక పాలనను ఎదిరించేందుకు నాడు భగత్‌సింగ్ తన యవ్వనాన్నంత కూడా దేశ స్వాతంత్ర్యం కోసమే దారపోశాడని ఆయన అన్నారు.యువకులు భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని దేశం కోసం పోరాడాలన్నారు.ప్రస్తుత పాలకులు హామీలు తప్ప అమలు చేయడంలేదని ఆయన అన్నారు.ఎంతో మంది యువతీ,యువకులు ఉన్నత చదువులు చదివినా ఉద్యోగ,ఉపాధిలేక ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రతి సంవత్సరం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని అయితే తొమ్మిదేళ్లు అయిన ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.రాష్ట్రంలోని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామంటూ హామీలు ఇవ్వడం తప్ప అమలు చేసిందిలేదన్నారు.యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో హక్కులను సాధించుకునేందుకు పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.చదువుకున్న ప్రతిఒక్కరికి ఉద్యోగం కల్పించేలా భగత్ జాతీయ ఉద్యోగ గ్యారెంటీ పథకాన్ని చట్టంచేసి అమలు చేసేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విదా్యర్థి సంఘాల నాయకులు,యువకులు,స్కిల్ డెవలప్‌మెంట్ విద్యార్థినిలు,జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులు,డ్రోన్ శిక్షణ విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో యల్లయ్య,వై.బి.వెంకటేశ్వర్లు,వలువురు నాయకులు,కార్యకర్తలు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బనగానపల్లె,మార్చి23,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని పాతపాడు గ్రామంలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర హైస్కూల్ నందు 2008-09 పదవ తరగతికి చెందిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ ఉమామహేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ కొండారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.ఎందుకంటే విద్యార్థులు పదవ తరగతి తరువాత వారి వారి అభిరుచులకు అనుగుణంగా కోర్సులను తీసుకుని మంచి ఉన్నతస్థాయికి ఎదిగారని ఇప్పుడు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుని అందరు ఒక చోట చేరి వారి అభివృద్ధికి తోడ్పడిన స్కూల్ పరిసరాలను గుర్తుకు తెచ్చుకున్నరన్నారు.వీరందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా,ప్రైవేట్ ఉద్యోగులుగా మరియు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ చేసుకుని మంచి అభివృద్ధిని సాధించడానికి స్కూల్‌లో ఉన్న క్రమశిక్షణ,ఉన్నత బోధన తోడ్పాటును అందించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.సంపాదన ఎంత ముఖ్యమో ఇతరులకు సహాయాన్ని అందించడం కూడా అంతే ముఖ్యమని ఇతరులకు సహాయపడడం వల్ల తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,తాము చదివిన విద్యాసంస్థలకు మంచి పేరును తెస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అనంతరం ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటుచేసిన విద్యార్థి రాఘవగౌడ్ మాట్లాడుతూ మేం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుని మేమందరం ఒక చోట కలవడమే కాకుండా మా ఉపాధ్యాయులను స్మరించుకుంటూ వారి బోధించిన బోధనలను గుర్తుకు తెచ్చుకుంటూ వారిని సన్మానించడంతో మా జీవితం ధన్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగమునిరెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణ,రాంమోహన్‌రెడ్డి,గొల్ల కుమారస్వామి,రాజా ఉసేన్,బాలచంద్రుడు, సుబ్బారావు, సుంకన్న,శివనాగిరెడ్డి,వెంకటశివుడులతోపాటు విద్యార్థులు ఖాశీం,మద్దిలేటిస్వామి,అమర్,గాదిలింగా, దూదీపీరా, నాగరాజు,కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుంకులమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్,మార్చి23,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ అమ్మవారిని గురువారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉగాది పండుగ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తమ్మడపల్లెకు చేరుకోవడం జరిగింది.ముందుగా బీసీ రాజారెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు డప్పులతో మరియు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు.బీసీ రాజారెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారి బీసీ రాజారెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి నూతన సంవత్సరం ఉగాది సంవత్సరాదిలో రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతోపాటు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.తనందరం గ్రామ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,తమ్మడపల్లె శివరామిరెడ్డి,గ్రామ టీడీపీ నాయకులు,బీసీ అభిమానులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉగాది వేడుకలు

అవుకు,మార్చి23,ప్రభాతవార్త: అవుకు మండలంలో గురువారం ఉత్సాహంగా ఉగాది వేడుకలు జరిగాయి.అవుకు పట్టణంలోని మిట్టపల్లె రోడ్డులో వెలసిన మూలమ్మ అమ్మవారికి మహిళలు బోనాలు ఎత్తుకుని విధుల వెంట తిరుగుతూ మూలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం మూలమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు మూలమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కునుకుంట్ల రమణ,సుగాలి వెంకటరమణ నాయక్,కునుకుంట్ల వెంకటరాముడు,ఎద్దుల కంబగిరిస్వామి,కాంట్రాక్టర్ మద్దయ్య,ఎద్దుల చిన్నపుల్లయ్య,బుల్లెట్ రాజు,కునుకుంట్ల చిన్నకంబగిరిస్వామి,తిరుమలనాయక్, శివ,అంజి,మౌలా, వెంకటయ్య,కునుకుంట్ల హరి,సుగాలి అరుణ్ నాయక్,సుగాలి వెంకటరమణ నాయక్,కంబగిరిస్వామి,మనోజ్ మరియు ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సాగుబడి ప్రారంభించిన చల్లా విక్రాంత్‌రెడ్డి

అవుకు,మార్చి23,ప్రభాతవార్త: అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఉగాది పర్వదినాన సాగుబడి కార్యక్రమాన్ని వైసీపీ యువనేత చల్లా విక్రాంత్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వైసీపీ యువనేత చల్లా విక్రాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉగాది పర్వదినం అనంతరం సాంప్రదాయంగా నిర్వహించే నూతన సాగుబడి ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ మాబుఖాన్ మరియు గ్రామపెద్దలతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు.ఈ నేపథ్యంలో పొలాలకు వెళ్లి భూమికి పూజలు నిర్వహించి ట్రాక్టర్‌ను అలంకరించి సేద్యం చేశారు.ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలకు పంటలు బాగా పండి సుఖసంతోషాలతో జీవించాలని చల్లా విక్రాంత్‌రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమరుల ఆశయాల కోసం కృషి చేస్తా - అజిత్‌రెడ్డి

అవుకు,మార్చి23,ప్రభాతవార్త: అమరుల ఆశయం కోసం కృషి చేస్తానని జనసేన కార్యకర్తలు గురువారం తెలియజేశారు.అవుకు పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో జనసేన కార్యకర్తలు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులకు,ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లు విప్లవానికి నిలువెత్తు నిదర్శనమని తెలియజేశారు.భగత్‌సింగ్ 23ఏళ్లకే దేశం కోసం నవ్వుతూ ఉరితాడును ముద్దాడిన ఆ మహామూర్తుల జీవితం చరిత్రకే ఆదర్శంగా నిలిచారని వారు తెలియజేశారు.భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లను బ్రిటిష్ పాలకులు ఉరివేసి నేటితో 91 సంవత్సరాలు గడిచాయని వారు దేశం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని,ఈ రియల్ హీరోలు వీరమరణం పొంది రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు అజిత్‌రెడ్డి,ఎం.సి.రాము,ఏ.వి.ప్రసాద్,అల్లు చిన్నా,షుకూర్,జనార్ధన్‌లు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ముగిసిన గ్రామపంచాయతీ వేలంపాటలు

వెల్దుర్తి,మార్చి23,ప్రభాతవార్త : వెలు ్దర్తి గ్రామపంచాయతీ పరిధిలో గల బస్టాండ్,వారపుసంత, డైలీమార్కెట్,జంతువధశాలతో పాటు గ్రామపంచాయతీ రూములు,మాంసపు దుకాణాల వేలం గ్రామపంచాయతీ కార్యాలయంలోని సమావేశ భవనంలో గురువారం గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ వేలంపాటకు డిఎల్‌పిఓ తిమ్మక్క,మండల వైకాపా కన్వీనర్,ఎంపిటిసి సభ్యులు బొమ్మనరవిరెడ్డి,మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,ఇఓఆర్డీ నరసింహులు హాజరయ్యారు.బస్టాండ్ పార్కింగ్ పీజు ఎస్.మున్నా రూ.6లక్షలకు,వారపుసంతమార్కెట్ టి.మురళి రూ.3లక్షలకు,డైలీ మార్కెట్ ఎస్.అన్వర్ రూ.3లక్షల41వేలకు,జంతువధశాలను ఎస్.షాఫీర్ రూ.1లక్ష20వేలకు వేలంపాట పాడి దక్కించుకున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి చెందిన 8 రూములు అందులో బాడుగకు ఉన్న వారే దక్కించుకున్నారు.ఒక్కొక్కటి రూ.1లక్ష26వేలకు దక్కాయి.మాంసపు అంగళ్లు రూ.11వేల400లకు చాంద్‌బాష,ఫకృద్దీన్‌లు వేలంపాటలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ వేలంపాట దక్కించుకున్న వారు సుంకాన్ని అధికంగా వసూలు చేయరాదని సూచించారు.నిబంధనల మేరకు వసూలు చేయాలన్నారు.ఏమైనా సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్‌అసిస్టెంట్ రామాంజనేయులు, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు : ఎంఇఓ ఇందిర

వెల్దుర్తి,మార్చి23,ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంఇఓ ఇందిర అన్నారు.మండలంలోని గుంటుపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో రికార్డులు పరిశీలించారు.ఆమె విద్యార్థులతో కలిసి మధ్యాహ్నోభోజనం చేశారు.రాగిజావను తప్పనిసరిగా విద్యార్థులకు అందించాలన్నారు.

ఒప్పంద ఉపాధ్యాయుడు మృతి

– నివాళులర్పించిన ఎంపిపి బుగ్గన

బేతంచెర్ల,మార్చి23,ప్రభాతవార్త: మండల పరిధిలోని గోరుమానుకొండ తండాకు చెందిన ఒప్పంద ఉపాధ్యాయుడు నయానవత్ రవినాయక్(36)గుండెపోటుతో గురువారం మృతి చెందడంతో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,గోరుమానుకొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు నివాళులర్పించారు.రవినాయక్ కర్నూలు బి క్యాంప్ నందు గల గిరిజన ఆ శ్రమ పాఠశాల నందు ఒప్పంద ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు.భార్య కళావతి బాయి సొంత ఊరైన ప్రొద్దుటూరులో గురువారం గుండెపోటుతో రవినాయక్ మృతి చెందారు.రవి నాయక్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు గోరుమానుకొండ తండాకు చేరుకున్న రవినాయక్ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుడికి కుమారుడు,కుమార్తె ఉన్నారు.నివాళులర్పించిన వారిలో మధుసూదన్‌రెడ్డి,రామనాయుడు,పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

చేతి వ్రాత బాగుంటే మార్కులు వాటంతటవే వస్తాయి

; ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ

గడివేముల, మార్చి23, ప్రభాతవార్త ; పదో తరగతి పరీక్షల్లో ముఖ్యంగా చేతివ్రాత బాగా రాయాలని చేతి వ్రాత బాగా ఉంటే మార్కులు వాటంతట అవే వస్తాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ అన్నారు. గురువారంనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 83 మంది విద్యార్థులతో పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఆమె సమావేశం ఏర్పాటు చేసి పదో తరగతి పరీక్షలపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ నెలలో ప్రారంభమవుతున్నాయని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో చేతివ్రాత వారి భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని అనడంలో అతిశయోక్తి లేదన్నారు. మంచి దస్తూరికి మూల్యాంకనంలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా వేగం, కచ్చితత్వం, సమన్వయం పాటిస్తూ పరీక్షలు రాయాలని, నేర్చుకున్న అంశాలను పున:శ్చరణ చేసుకోవాలన్నారు. జవాబు పత్రాన్ని చూడగానే మొదట ఆకర్షించేది చేతివ్రాతనే అని చేతివ్రాత బాగుంటే మార్కులు వాటంతటవే పడిపోతాయని, రాసే విషయాన్ని హెడ్డింగ్ ్సలో కింద కలర్‌బాల్ పెన్నుతో గీత గీయాలన్నారు. విషయాన్ని పేరాలుగా విభజించాలని, గుండ్రటి అక్షరాలు జవాబులను సులభంగా అర్థం చేసుకునేందుకు సహకరిస్తాయన్నారు. తద్వారా మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి చిట్కాలతో జవాబు పత్రాన్ని దిద్దే ఉపాధ్యాయుడి మనసును దోచుకోవచ్చని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి ఉత్తమ ఫలితాలు సాధించడంలో వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన సూపర్‌వైజర్

పత్తికొండ,మార్చి23,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో 9వ అంగన్‌వాడీ సెంటర్‌ను సూపర్‌వైజర్ విజయలక్ష్మి గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ పిల్లలు ఆరేడు మంది ఉన్నారని కాని తల్లులు ఎక్కువ మంది ఉన్నారని ఆమె తెలిపారు.అంగన్‌వాడీ టీచర్ విధులకు సక్రమంగా హాజరుకావడంలేదన్న సమాచారం మేరకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా అంగన్‌వాడీ పిల్లల తల్లులను సూపర్‌వైజర్ విచారించగా అంగన్‌వాడీ సెంటర్ ఉదయం 10.30గంటలకు తెరుస్తున్నారని ఆమెకు వివరించారు.అంగన్‌వాడీ టీచర్ 11గంటలకు విధులకు హాజరైతే పిల్లలకు ఆలనా,పాలన,చదువు నేర్పించే సమయం ఎక్కడ ఉంటుందని తల్లులు ప్రశ్నించారు.ఈ స్థాయిలో పిల్లలకు బేసిక్ నేర్పించకపోతే వారు పాఠశాలల స్థాయిలో ఏమి నేర్చుకుంటారని తల్ల్లులు ప్రశ్నించారు.సూపర్‌వైజర్లు,సీడీపీవోలు జిల్లా అధికారులకు అంగన్‌వాడీ సెంటర్లు సక్రమంగా జరుగుతున్నాయని నివేదికలు పంపిస్తున్నారు తప్పా అంగన్‌వాడీ సెంటర్లను సరిగా తనిఖీ చేయడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మహిళా సంరక్షణ అధికారి ఉండి కూడా తల్లులకు మెనూ చార్ట్ కూడా సక్రమంగా వివరించకలేకపోయారు.ఇలా తనిఖీలకు వచ్చినప్పుడు మాత్రమే అంగన్‌వాడీ టీచర్లు వారికి అనుకూలంగా ఉండే తల్లులను అంగన్‌వాడీ సెంటర్లకు పిలిపించుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంగన్‌వాడీ సెంటర్ ఉదయం 9 గంటల నుండి 9.30గంటల లోపు పిల్లలకు గుడ్డు అందించాలి,11.30 గంటల నుండి 12గంటల సమయంలో బాలింతలకు,గర్భవతులకు,పిల్లలకు మెను ప్రకారం భోజనం అందించాలి, మధ్యాహ్న సమయంలో అంగన్‌వాడీ పిల్లలకు విశ్రాంతి ఇవ్వాలి,3.30 గంటలకు పాలు అందించాల్సి ఉంటుంది. కాని టైం టేబుల్ పాటించకుండా అంగన్‌వాడీ టీచర్లు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిఎ ్తస్తున్నాయి.ఇలాంటి అంగన్‌వాడీ టీచర్ల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుంది

గోనెగండ్ల మార్చి 23 ప్రభాతవార్త : బాధిత కుటుంబాలకు ఎల్లవేళల టీడీపీ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు,జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు కె.రామకృష్ణ అన్నారు. గతవారం రోజు క్రితం రోడ్డు ప్రమాదంలో కురువ వెంకటేష్ భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందిన బోయ పరమేష్ కుటుంబాలను గురువారం వారు పరామర్శించారు.వారి ఇబ్బందులు,బాధలను తెలుసుకున్నారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల ప్రకారం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాముడు,రంగముని,బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులనాయుడు,వేణుగోపాలాచారి, వెంకటేష్,మనోహర్,నాగేష్,చంద్ర,వీరన్న,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గోనెగండ్లలో ఘనంగా వసంత్సోవం

గోనెగండ్ల మార్చి 23 ప్రభాతవార్త : మండల కేం ద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం ఉగాది మరుసటి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు,యువకులు,వసంత్సోవం ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుంచి ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గోనెగండ్లలో సీతారామాంజినేయ ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తు గ్రామ వీదులగుండ యువకులు,పిల్లలు వసంతోత్సవం జరుపుకున్నారు.సాయంత్రం గోనెగండ్లలో అంజనేయస్వామి దేవాలయం నుంచి ఈశ్వరదేవాలయం వరకు కోలాటం నందకోలు సేవల సాగుతుండగా ఘనంగా ప్రబోత్సవం నిర్వహించారు.ప్రభోత్సవంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు,డీటీ గురురాజారావు,భాస ్కర్‌రెడ్డి,రంగన్ననాయుడు,శివరాముడు,గోవింద్,దొరబాబు, టీడీపీ సాంస్కృతి విభాగం ప్రధాన కార్యదర్శి కౌలుట్లయ్యనాయుడు,మాజీ వైస్ ఎంపీపీ బుడ్డప్ప,మాజీ సర్పంచ్ రంగముని,చెన్నల రాయుడు,యువకులు,గ్రామ పెద్దలు,భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బైలుప్పలలో ఉగాది ఉత్సవాలలో బాగంగా చెన్నకేశవస్వామి జాతర నిర్వహించారు.ఈ జాతరను ఐదు రోజులు పాటు ఘనంగా గ్రామ ప్రజలు జరుపుకుంటారు.ఈ సందర్భంగా గురువారం వసంతోత్సవంను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు.అలాగే సాయం త్రం అంగరంగవైభవంగా ప్రబోత్సవంను వైభవంగా జరుపుకున్నారు.100 అడుగుల ప్రభను ప్రత్యేకంగా అలంకరించి అంజనేయస్వామి దేవాలయం నుంచి ఈశ్వర దేవాలయం వరకు ప్రభోత్సవం చేపట్టారు.వంద అడుగుల ప్రభోత్సవం నిర్వహించాడంతో ప్రభోత్సవంను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం వైకాపాకు చెంపపెట్టు

కోడుమూరు,మార్చి 23, ప్రభాతవార్త ః ఎమ్మేల్యే స్థానాలకు నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయంతో వైకాపాకు చెంపపెట్టని కోడుమూరు మండలం అమడగుంట్ల టీడీపీ నాయకులు బి.వెంకటేశ్వర్లు అన్నారు. అధికార వైకాపా పార్టీ ఈ ఎన్నికల్లో ఏడు స్థానాలల్లో ఆరు స్థానాలకు మాత్రమే పోటీ చేయాల్సి ఉండగా ఆ పార్టీ 7 స్థానాలకు అభ్యర్థులను బరిలో దింపి వైకాపా అబాసుపాలైందన ్నారు. వైకాపా ఎత్తులు ఎలా ఉన్నా.. టీడీపీకి ఉన్న సంఖ్యా బలంతో బరిలో అభ్యర్థిని దింపిందన్నారు. వీటిలో ఒక స్థానంను ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలవడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పన్నిన కుయుక్తుల రాజకీయాలు బెడసికొట్టాయన్నారు. ప్రతిపక్షం ఈ ఎన్నికల్లో ఓడిపోతుందని అనుకున్న వైకాపా కుట్రరాజకీయాలకు ఆ పార్టీ నుంచే టీడీపీ బలాన్ని నింపి ఎన్నికలో విజయం సాధించేలా జరగడం అధికార పార్టీకి ఎత్తులు చిత్తాయయ్యాన్నారు.

అమడగుంట్లలో సంబరాలు ః ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో గురువారం రాత్రి కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఒక ఎమ్మెల్సీ స్థానం కోసం పోటీ పడి అవమానం పడ్డ వైకాపాకు ఈ ఎన్నికలతోనే పతనం ఆరంభమైందన్నారు. ఈ ఉత్సాహంతో టీడీపీ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజు,మాదన్న,సుంకన్నలు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈగా బాధ్యతలు చేపట్టిన శేఖర్‌బాబు

బేతంచెర్ల,మార్చి23,ప్రభాతవార్త: బేతంచెర్ల మండల హౌసింగ్ ఏఈగా బుగ్గానిపల్లె సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.శ

పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో మార్పు

జూపాడుబంగ్లా,మార్చి 23 ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో గతంలో ఏర్పాటు చేసిన పది పరీక్షా కేంద్రాల్లో స్వల్ప మార్పు చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని ఎఈఓ మోహన్ గురువారం విలేకర్లకు తెలిపారు.గత యేడాది గురుకుల పాఠశాల, ప్రభుత్వఉన్నత పాఠశాల్లో పదివ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ యేడాది సాంఘీక సంక్షేమశాఖ అంబేద్కర్ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆదర్శ పాఠశాలకు మార్పు చేయడం జరిగిందనా న్నారు. విద్యార్థులు ఈ విషయం గమనించాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 240, ఆదర్శపాఠశాలలో 240 విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి మాస్ కాఫీయింగ్, చూచిరాతలకు ఆస్కారం లేకుండా పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

తుగ్గలి,మార్చి 23,ప్రభాతవార్త : పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సీనియర్ జర్నలిస్టులు నాగేంద్ర,ఇమాములు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో ముందుగా వారు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సేవ్ జర్నలిజం డే సందర్భంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపుమేరకు మండలంలోని జర్నలిస్టులు కలిసి తహశీల్దార్ రవికి వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు లపై కక్ష్యసాధింపు చర్యలు మానుకోవాలని, సంపాదకులను,జర్నలిస్టులను స్వేచ్ఛగా పనిచేయనివ్వాలని,తమకు నచ్చని కథనాలు రాసిన జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయడం,దాడులకు తెగబడడం,కేసులు బనాయించ డం మానుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని పత్రిక రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని పాత్రికేయుల వృత్తి,వేతన భద్రతల ను,హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు లు విజయ్,భార్గవ్,శివ,హరిచంద్రరెడ్డి,రాజుతోపాటుపలువురు పాల్గొన్నారు.

పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

మంత్రాలయం,మార్చి 23,ప్రభాతవార్త: రాష్ట్రంలోని పాత్రికేయుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షు లుచాంద్‌భాష,తాలుకా ప్రధాన కార్యదర్శి జయరాజు,కోశాధికారి సాబువళి, మండల అధ్యక్షులు భీమరాయ,గౌరవ అధ్యక్షులు రానోజి అన్నారు. గురువారం భ గత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని మంత్రాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాత్రికేయుల పట్ల అనుసరిస్తున్న విధానాల పట్ల నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు .దేశంలో పాత్రికుయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి సేవ్ జర్నలిజం కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొ న్నారు.ప్రస్తుతం దేశం,రాష్ట్రంలో మీడియా బడా కార్పొరేట్ సంస్థల అధీనం లోకి వెళ్ళినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తాలుకా ఉపాధ్యక్షులు గోవిందు,రాఘవేంద్రగౌడ్,నరసప్ప,ఉపాధ్యక్షులు నాగరాజు,కాంతం నరసిం హులు,మండల ప్రధాన కార్యదర్శి రామస్వామి,కోశాధికారి రఫి,సాగర్, సూర్యనారాయణ,వీరేష్,దివాకర్,మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాలను సాధిద్దాం

ఆదోని,మార్చి 23,ప్రభాతవార్త : భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల ఆశయా లను సాధిద్దామని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అఖండ అన్నారు. గురువా రం పట్టణంలో పిడిఎస్‌యు ఆద్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖండ మాట్లాడు తూ భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష,ఉన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాడాలన్నా రు. వలస పాలకుల దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటీష్ సామ్రాజ్య వాదుల గుండెల్లో నిద్రపోయి 23సం॥ల ప్రాయంలోనే ఉరికొయ్యలపై ఊయాలలూగి చెరసాలను హేళన చేసి అమరత్వం పొందిన వీరులు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌లు అని వారు నేటి తరానికి సూర్తి కావాలని అన్నారు. నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మతత త్వ విధానమేనన్నారు. మతతత్వ శక్తుల పన్నాగాలను తిప్పికొట్టేందుకు నేటి విద్యార్థి యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు రమణ,డివిజన్ నాయకుడు రసూల్,వెంక టేష్,శేఖర్,చంద్ర,ఇర్ఫాన్,మహబూబ్‌భాషా,శివ,విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్యపరీక్షలు

జూపాడుబంగ్లా,మార్చి 23 ప్రభాతవార్త : జూపాడుబంగ్లా మండలంలోని చాబోలు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు గురువారం వైద్యాధికారి సభా ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు ఆస్వస్థతకు గురైనట్లు పత్రికల్లో వార్తలు రావడంతో వైద్యసిబ్బంది స్పందించారు. 15 మంది చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సభా మాట్లాడుతూ చిన్నారు లందరు క్షేమంగా ఉన్నారన్నారు. ప్రజలందరూ సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వాహబ్, హెల్త్‌సూపరివైజర్ విజయలక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్‌పి ప్రత్యుష, ఆరోగ్యకార్యకర్త మిస్టోరి రాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో..!

హాలహర్వి,మార్చి 23,ప్రభాతవార్త : మండల పరిధిలోని నిట్రవట్టి రోడ్డు అధ్వాన్నంగా మారింది. దీంతో వాహనదారులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. నిట్రవట్టి నుంచి ఆలూరుకు వెళ్లే రోడ్డు 5కి.మీల దూరం ఉంది. గత 2సం॥ల క్రితం కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురై శిథిలావస్థకు చేరుకుంది. రోడ్డుపై మోకాలు లోతు గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా మారింది. రోడ్డు ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో 5కి.మీ ప్రయాణం దాదాపు గంటసేపు పడుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై గుంతలు ఉండడంతో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మరమత్తులు చేయాలని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పనితీరు మారకపోతే చర్యలు తప్పవు

హాలహర్వి,మార్చి 23,ప్రభాతవార్త : సమయపాలన పాటించడంలో సచివాలయ ఉద్యోగుల పనితీరు మారకపోతే చర్యలు తప్పవని ఎంపిడిఓ ఆంటోని అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగుల పనితీరుపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బిలేహాల్,బేవినహాల్,విరుపాపురం సచివాలయాల ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని తమ ఇష్టానుసారంగా విధులకు వస్తున్నారని గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సమయపాలన పాటించకుండ ప్రజాసమస్యలపైన నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పరిషత్ సమావేశంలో కూడా సచివాలయ ఉద్యోగుల పనితీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తప్పనిసరిగాఆ సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా పరిషత్ చైర్మన్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. అయినా మండలంలోని కొంతమంది సచివాలయ ఉద్యోగుల పనితీరు,విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి మారడం లేదన్నారు. కొంతమంది మద్యాహ్నం 3గంటలకే బయోమెట్రిక్ వేసి సమాచారం లేకుండ ఇంటికి పోతున్నారని ఆయన తెలిపారు. ప్రతిఒక్క సచివాలయ ఉద్యోగి ఉదయం 10.30గంటలకు,సాయంత్రం 5గంటలకు బయోమెట్రిక్ వేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల పనితీరుపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండ సెలవులపై వెళ్లిన,ఓడి పేరుతో విధులకు దుమ్మాకొట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్‌డి మల్లికార్జున,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీమల్లేశ్వరస్వామికి కేజి వెండి దారా పాత్ర బహుకరణ

జూపాడుబంగ్లా,మార్చి 23,ప్రభాతవార్త: మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో వెలసిన శ్రీభ్రమరాంబ సమేత శ్రీశంకరమల్లేశ్వరస్వామి వారికి కాశిబోయిన వెంకటేశ్వర్లు, ధర్మపత్ని సుజాతమ్మ రూ.80 వేలు విలువచేసే కేజి వెండితో తయారను చేసిన దారా పాత్రను స్వామివారికి సమర్పించారు. ఉగాది పండుగను పురస్కారించుకొని గురువారం ఆలయ అర్చకులకు అందజేయగా ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి ఏర్పాటు చేశారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు వెంకటఅశోక్‌కుమార్, సుకన్య, కాశిబోయినవేణు గోపాల్, ఆలయ అర్చకులు రామ్మూర్తిశర్మ, శ్రీనివాసశర్మ, కడియం మల్లికార్జున, అరవిందు యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్పూర్తి యువతకు ఆదర్శం..

తుగ్గలి,మార్చి 23,ప్రభాతవార్త : భగత్‌సింగ్ జీవితం యువతకు స్పూర్తిదా యకం అని ఆయన ఆశయాలు యువత కొనసాగించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మస్తాన్‌వలి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు రాంపల్లి చిరంజీవి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామకొండ వినోద్,సిపిఐ సీనియర్ నాయకులు నబీరసూల్, మండల కార్యదర్శి సుల్తాన్‌లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లో సిపిఐ,ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి 92వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు అతి చిన్న ప్రాయంలోనే ఈ దేశ సార్వభౌమ్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన వీరులన్నారు. రాజీలేని పోరాటం ద్వారా పరాయి పాలకుల నుండి ఈ దేశ భూస్వామ్య పెట్టుబడి దారి వర్గాల నుంచి విముక్తి కలిగించారన్నారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజలు వందేళ్లు పోరాడి స్వాతంత్ర్యం తీసుకొస్తే నేటి బిజెపి ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్,ప్రైవేటు సంస్థలు పంచుకునే విధంగా కేంద్రంలో బిజెపి పాలించడం దురదృష్టకర మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంగలి మద్దిలేటి,సూ రి,నాగరాజుతో పాటు పలువురు సిపిఐ,ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్లు పంపిణి

నంద్యాల రూరల్, మార్చి 23, ప్రభాతవార్తః జమాతే ఇస్లామీహింద్ అధ్వర్యంలో ప్రతిసంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ నంద్యాల శాఖ అధ్వర్యంలో పేద ముస్లీంలకు రంజాన్ కిట్లు పంపిణి చేశారు. నంద్యాల పట్టణంలోని స్థానిక గోల్డన్ బేకరిలో 10 కిలోల బియ్యం, కందిబేళ్లు, మంచినూనే, కారంపొడి తదితర రూ.1000ల విలువగల నిత్యావసర వస్తువులు గల 200 కిట్లను జమాతే ఇస్లామీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కరిముద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయి పంపిణి చేశారు. స్థానిక అధ్యక్షులు అబ్దుల్ సమ్మద్ అధ్యక్షతన నిర్వహించిన కిట్ల పంపిణి కార్యక్రమంలో సమ్మద్ మాట్లాడుతూ నంద్యాల సేవా విభాగం దాతల నుంచి సహకారంతో పేదలను గుర్తించి రంజాన్ కిట్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథి కరిముద్దీన్ ముస్లీం ప్రజలకు రంజాన్ శుభాకాం క్షలు తెలుపుతూ ముస్లీం ప్రజల ప్రతిఒక్కరు సహనంతో ఓర్పుతో రంజాన్ మాసంలో ఒదిగిపోవాలని, పేద ప్రజలను తమశక్తి మేరకు అదుకోవాలని హితువు పలికారు. జమాతే సేవలు దైవబీతితో, దైవ ప్రసన్నతతో నిండి ఉంటాయని రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల పైబడి రంజాన్ నెలలో పేదల కోసం కిట్లు పంపిణి చేస్తారన్నారు. ఈకార్యం ఎంతో పవిత్రతతో నిర్వహిస్తా రన్నారు. అనంతరం పేదలకు కిట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షబ్బీర్ ఉశేన్, సేవా విభాగ కార్యదర్శి వి సలీం, విశ్రాంత అధ్యాపకులు ఖాదర్‌వలి, మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ యూనుస్, సద్దాం వుశేన్, పివి అప్రోజ్, దాదాఫీర్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించండి

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్తః సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో నిర్దేశించిన అంశాలపై ప్రతే్యక దృష్టిసారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహార్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం విజయవాడలోని సచివాలయం నుంచి అన్ని అంశాలపై విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరు ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జేసి టి నిశాంతి, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చీఫ్‌సె క్రెటరీ మాట్లాడుతూ 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధిం చేందుకు ప్రత్యేక కృషిచేయాలన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడు తూ జిల్లాలో ఉన్న అధికారులందరు అప్రమత్తంగా పనిచేసి చీఫ్ సెక్రెటరీ ఇచ్చిన అదేశాల మేరకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై శ్రద్ధపెట్టాలని కలెక్టరు అదేశించారు. సమావేశంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సరిహద్దు రాళ్ళ రీసర్వే పూర్తిచేయాలి

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్తః గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనులకు సరిహద్దురాళ్లు నాటే ప్రక్రియ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి సాయిప్రసాద్,అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల జిల్లా నుంచి కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడి శ్రీరాంమోహన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎయిర్‌క్రాఫ్ట్‌కు సర్వేకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 84 చెక్‌పాయింట్లను ఈనెల 30వ తేదిలోపల పూర్తిచేస్తామని తెలిపారు. ఫేస్-2 కింద పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. సర్వేపనుల్లో నాణ్యత ప్రమాణాలు తనిఖీ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగ గ్రౌండ్‌ట్రూతింగ్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాల న్నారు. డ్రోన్ ఏరియల్ ఫ్లయింగ్ సకాలంలో పూర్తిచేయాలన్నారు. హద్దురా ళ్లు నాటే ప్రక్రియను పూర్తిచేయాలి. బౌండరీ కన్ఫ్రేమేషన్, ఏరియా వ్యాలిడే షన్, సర్వే కంప్లీషన్, ఫైనల్ రెవిన్యూ రికార్డులు నిర్దేశించిన గడువులోగ పూర్తిచేయాలని సూచించారు. అన్నివిషయాల్లో పురోగతి సాధించాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ అశయాలను కొనసాగిస్తాం

కర్నూలు విద్య, మార్చి 23, ప్రభాతవార్తః భగత్‌సింగ్, సుఖదేవ్, రాజుగుర్ లా 92వ వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరంలోని పిఓపి రాష్ట్ర కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా సీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం డ్లూరి లాజరస్ మాట్లాడుతూ భగత్‌సింగ్ విప్లవ జ్యోతి,పోరాట యోధుడు, స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ అధికారుల గుండెల్లో నిద్రపోయి, స్వాత ంత్ర ఉద్యమంలో నిరంతరం రగిలిన విప్లవ జ్వాల మన దేశ స్వాతంత్ర్యం కోసం మన దేశంలోని అసమానతలు పోయి సమ సమాజ స్థాపన కోసం కొన ఊపిరి వరకు పోరాడి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికొయ్యను సైతం చిరునవ్వుతో ముద్దాడిన గొప్ప విప్లవ ఉద్యమ కారుడు పోరాటయోధుడని కొనియాడారు. కార్యక్రమంలో సీమ విద్యార్థి సంఘం నాయకులు కిషోర్, శ్రీను, సీనన్న, విశ్వనాథ్, ఊరుకుందు, శివ, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీటికుంటలో పడి బాలుడు మృతి

మహానంది, మార్చి 23, ప్రభాతవార్తః మహానంది మండలం గోపవరం గ్రామ సమీపంలోని నీటికుంటలో బాలుడు పడి మృతిచెందారు. స్థానిక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న చుట్ల విజయ్ ఇంటి సమీపంలో ఉన్న నీటికుంటకు స్నేహితు లతో ఈతకొట్టెందుకు సరదాగా వెళ్లారు. ఈతకు వెళ్లిన నలుగురు పిల్లలు కుంటలో దూకారు. ముగ్గురు పిల్లలు క్షేమంగా బ యటకు వచ్చారు కానీ విజయ్ అనే బాలు డు ఎంతకి కనబడకపోవడంతో ఇంటివద్ద కు వచ్చి సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు కుంట వద్దకు వెళ్లి మట్టిలో ఇరుక్కుపోయిన విద్యార్థిని బయటకు తీశారు.మార్నింగ్ సెషన్ స్కూల్‌కు వెళ్లి మధ్యాహ్నం సమీపంలో కుంటలో తోటి స్నేహి తులతో సరదాగా ఈతకు వెళ్లారు. కుంటలోతు మట్టిలో ఇరుక్కుపోయి బ యటకు రాలేక మృతిచెందారు. విద్యార్థులు గ్రామంలోకి వెళ్లి ఈవిషయాన్ని తెలిపారు. గ్రామస్థులు ఆకుంటలోకి వెళ్లి గాలించగా మృతదేహం బయటపడింది. తల్లిదండ్రుల శోకంతో ఆప్రాంతమంతా విషాదం నెలకొంది.

ప్రతిఒక్కరు తగుజాగ్రత్తలు పాటిస్తే తప్పకుండా

మంచి మార్కులు సాధించవచ్చు

పగిడ్యాల, మార్చి 23,ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటిస్తే తప్పకుండా మంచి మార్కులు సాధించగలరని మండల విద్యాశాఖాధికారి సుభాన్ అన్నారు. పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను గురువారం మండల విద్యాశాఖాదికారి సుభాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థినీలకు పరీక్షలు అంటే భయం ఎందుకు అనే అంశంపై అవహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి సుబాన్ మాట్లడుతూ విద్యార్థినీలు ఏమాత్రం పరీక్షలు అంటే భయంఅనేది లేకుండా ధైర్యంగా ప్రతి ప్రశ్నకు జవాబు రాయాలన్నారు. విద్యార్థినీలు పరీక్షలపైన అపోహాలు భయాలు తొలగించి చక్కగా పరీక్షలు రాసేవిధంగా మండల విధ్యాశాఖాదికారి సుభాన్ వివరించారు. ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ విద్యార్థినీలకు చక్కటి శిక్షణ ఇచ్చామన్నారు. వారు అన్నివిషయాలలో బాగా తర్పీదుఇచ్చామనీ తెలిపారు. వైఎస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ విద్యార్థినీలు కొన్ని మెలకువలు పాటిస్తేమంచి మార్కులు సాధించవచ్చనీ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

గుండెపోటుతో హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మృతి

హాలహర్వి,మార్చి 23,ప్రభాతవార్త : మండలంలోని హౌసింగ్ వర్క్ఇ న్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గాదిలింగప్ప(43) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గాదిలింగప్ప గత 15సం॥లుగా హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్‌గా మండలంలో పని చేస్తున్నారని తెలిపారు. గురువారం మద్యాహ్నం ఆయన భార్య ఊరు గూళ్యం గ్రామంలో ఇంట్లో భోజనం చేసుకుని నిద్రిస్తుండగా అకస్మి కంగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతిచెందినట్లు వారు తెలిపారు. ఎంతసేపటికీ లేవకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఆయనను లేపి చూడగా గుండెపోటుతో అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడి కి భార్య,ఇద్దరు పిల్లలు వున్నారు. హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ గాదిలింగప్ప గుండెపోటుతో మృతిచెందాడన్న విషయం తెలుసుకున్న ఎంపిడిఓ ఆంటోని, తహశీల్దార్ మల్లికార్జున,హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ శరణ బసప్ప,ఈఓపిఆర్‌డి మల్లికార్జున,గూళ్యం సర్పంచ్ ఉలిగమ్మ,తోటి ఉద్యోగులు,రాజకీయ నాయకులు ఆయనకు సంతాపం తెలిపారు. గాదిలింగప్ప విధుల పట్ల ఎంతో అంకిత భావంతో పని చేసేవారని వారు తెలిపారు.

పలువురు టి.డి.పి.లో చేరిక

నందికొట్కూరు,మార్చి 23,ప్రభాతవార్త: పాములపాడు మండలం వేంపెంట గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సి.పి. నాయకులు అల్లూరు గ్రామంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేశారు. గురువారం వైకాపా నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలస్వా మి ఆధ్వర్యంలో చేరిన కార్యకర్తలకు మాండ్ర శివానందరెడ్డి టిడిపి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, చిన్న సుబ్బయ్య, శ్రీనువాసులు, నాగన్న, కిరణ్, రాజేష్, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాల కోసం విద్యార్థులు,యువత కృషి చేయాలి

ఆలూరు,మార్చి 23,ప్రభాతవార్త : భగత్‌సింగ్ ఆశయాల కోసం విద్యార్థులు, యువత కృషి చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణలు అన్నారు. భగత్‌సింగ్ 92వ వర్ధంతిని ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్కిల్ హబ్ నందు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ పాకిస్తాన్‌లోని బంగా గ్రామంలో 1907 సెప్టెంబరు 28న జన్మించారని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో కరపత్రాలు విసిరి పొగబాంబులు వేసి విప్లవం వర్ధిల్లాలి అని నినదిస్తూ పారిపోకుండా పోలీసులకు దొరికిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రోప్,శ్రీనివాసులు,డివైఎఫ్ఐ నాయకులు మహేష్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం డే ..వినూత్న నిరసన

ఎమ్మిగనూరు క్రైం,మార్చి 23 ప్రభాతవార్త: ఇండియన్ జర్నలిస్ట్ యూని యన్ జాతీయ సమితి పిలుపు మేరకు ఏపియూడబ్ల్యూజే ఎమ్మిగనూరు తాలుకా కమిటి అధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే ను నిర్వహించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని మౌనంగా ప్రదర్శన నిర్వహించారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందచేయడం జరిగింది. గాందీ విగ్రహం ముందు మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.అనంతరం స్థాణిక సోమప్ప సర్కిల్ నందు నిరసన చేపట్టారు. ఈ సంధర్భంగా ఏపియూడ బ్ల్యూజే గౌరవ అధ్యక్షులు బజారప్ప, తాలుకా అధ్ యక్షులు బి.శ్రీనివాస నా యుడు, పట్టణ అధ్యక్షులు పరమేశ్వర, జిల్లా ఉపాధ్యక్షులు జాలవాడి భాష, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ.రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఆవుల శ్

అక్కడ .. చౌడమ్మ... ఇక్కడ వల్లేలాంబ

జాతర ఉత్సవాలు అదరహో

కోడుమూరు,మార్చి 23, ప్రభాతవార్త : కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి,పట్టణ శివారు హంద్రీ నది ఒడ్డున వెలసిన శ్రీ వల్లేలాంబ దేవి తిరుణాల ఉత్సవాలు అదరహో అనిపించాయి. ఒకే ఏడాదిలో ఒకే ఊరిలో రెండు చోట్ల వెలసిన అమ్మవార్ల జాతర ఉత్సవాలు ఆయా దేవాలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఉత్సవాలను ఇక్కడి ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారు. గత రెండు నెలల కిందట శ్రీ చౌడమ్మ ఉత్సవాలకు స్థానిక భూమాత రైతు సంఘం ఆధ్వర్యంలో ఎద్దుల బండలాగు పోటీలను నిర్వహించగా, అలాగే న్యాయ సంఘం ప్రతినిధులు స్థానిక ప్రజలకు సంతోషాలను పంచిపెట్టేందుకు గ్రామీణ పోటీలను, సాంస్కృతిక పోటీలను నిర్వహించి ఇక్కడి ప్రేక్షకులను ఎంతో అలరించారు. అదే విధంగా ఇదే ఉత్సహాలను గత ఆరేళ్ల నుంచి రెట్టింపుగా ఉండే విధంగా శ్రీవల్లేలాంబ దేవి ఆలయ కమిటి ప్రత్యేక చొరవతీసుకున్నారు. ఈ నెల 21వ తేది నుంచి 23వ తేది వరకు జరిగిన అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

అలరించిన గ్రామీణ క్రీడలు : ఈ నెల 21వ తేదిన జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఆయా గ్రామాల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు భారీగా నగదు ప్రోత్సాహకాలను అందించారు. అదే రోజు ఉదయం మహిళలకు రంగవళ్లుల పోటీలను నిర్వహించారు. రాత్రి రేలా.. రే... రేలా అనే జానపద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 22వ తేది రాత్రి ఆకాశంలో హరివిల్లు, ఆ తరువాత దివంగత కోట్ల కళావతమ్మ స్మారకార్థంతో డ్యాన్ బేబి డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఆలయ కమిటి నిర్వాహకులు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

ఆకట్టుకున్న పొట్టేళ్ల పందాలు : అమ్మవారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో చివరగా గురువారం నిర్వహించిన పొట్టేళ్ల పందెం పోటీలను ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలల్లో ఆయా గ్రామాల నుంచి 15 పోటేళ్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను ఎంతో ఆనందంగా, ఉత్సహంగా,ఉల్లాసంగా ఈలలు, కేరింతలతో ప్రేక్షకులు వీక్షించారు. ఈ ప్రాంతంలో ఇంత వరకు ఎప్పుడూ నిర్వహించని పొట్టేళ్ల పందాలు నేడు ఇక్కడ జరిగిన శ్రీ వల్లేలాంబ దేవి అమ్మవారి జాతర ఉత్సవాలకు నిర్వాహకులు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షనగా నిలిచిందని చెప్పావచ్చు. పోటీలలో మొదటి బహుమతిగా గుంతకల్లుకు చెందిన రామాంజినేయుల పొట్టేలు గెలుపొందింది. వీటికి

- ఒకే ఏడాదిలో .. ఒకే ఊరిలో ...
రెండు చోట్ల రథోత్సవ వేడుకలు
- అమ్మవార్ల ఉత్సవాలకు నిర్వహించే
ఆటల పోటీలు అదుర్సు
- కొత్తగా పోటేళ్ల పందాలు

రూ.20వేలను అందించారు. అలాగే రెండవ బహుమతిగా కోడుమూరు మండలం ముడుములగుర్తి గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తికి చెందిన పొట్టేలు రెండవ స్థానం సాధించిన పొట్టేలుకు రూ.15వేలు, తిమ్మాపురం గ్రామానికి చెందిన బైరవ్ అనే వ్యక్తికి చెందిన పోట్టేలు మూడవ స్థానం సాధించడంతో నిర్వాహకులు రూ.10వేలు,నాల్గవ స్థానం సాధించిన కల్లెకుంటకు చెందిన రమేష్ పోట్టేలకు రూ.8వేలు, ఐదవ స్థానం సాధించిన చనుగొండ్ల గ్రామానికి చెందిన విజయ్‌లకు చెందిన పొట్టేలకు నిర్వాహకులు రూ.5వేలు అందించారు. ఇలా ఈ విధంగా ఉత్సవాలను పురస్కరించుకొని సాగిన ఆటల పోటీలు ఎంతో సరదగా సాగాయి. ఈ కార్యక్రమాలల్లో ఆలయ కమిటి నిర్వాహకులు బరుసు రఘునాథ్‌రెడ్డి,కోడుమూరు సింగిల్ విండో అధ్యక్షుడు బి.క్రిష్ణారెడ్డి,జీతూరి ప్రవీణ్‌కుమార్,రవికుమార్‌రెడ్డి,రమేష్ నాయుడు,రవికాశన్న,నల్లశ్రీను,బి.వెంకటేశ్వర్లు,శ్రీను,గోవర్ధన్, సాలన్న,కరెంట్ మల్లారెడ్డి,పూలవాసు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయంతో..

వైకాపా పతనం ప్రారంభం

కర్నూలు న్యూసిటి, మార్చి 23, ప్రభాతవార్త: పట్టభద్రుల, ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థుల విజయంతో వైకాపా పతనం ప్రారంభమవుతుందని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇంచార్జీ టిజీ భరత్‌లు పేర్కొన్నారు. వై నాగేశ్వర్‌యాదవ్ అధ్వర్యంలో తెదేపా అభ్యర్థి విజయాన్ని పురష్కరించుకొని తెదేపా కార్యాలయంలో బాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈసంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో పులివెందుల గడ్డలోనే వైకాపాకు దెబ్బకొట్టి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలవిపించి జగన్‌మోహన్‌రెడ్డికి షాక్ ఇచ్చారని ఆ దెబ్బ నుంచి కోలుకోముందే ఈరోజు జరిగిన ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ తెదేపా అభ్యర్థి గెలుపొందడం జగన్‌కు మరోషాక్ అన్నారు. నాలుగున్నర సంవత్సరాల్లో జగన్‌మోహన్‌రెడ్డి సాధించిన అరాచకపాలనకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు అని రాబోయే ఎన్నికల్లో తెదేపా అధికారం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రమణమ్మ, నంద్యాల నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కైరుప్పులలో సంబరమే సమరం..!

- అశేష జనం మధ్య నుగ్గులాట
- ఎట్టకేలకు దేవదేవుడే గెలుపు
- ఉత్కంఠంగా సాగిన పిడకల సమరం
- 30మందికి స్వల్పగాయాలు

ఆస్పరి,మార్చి 23,ప్రభాతవార్త : ప్రేమ వ్యవహారంలో వీరభద్రస్వామి,కాళికాదేవిల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో నిర్వహించే సంప్రదాయ నుగ్గులాట గురువారం అత్యంత ఉత్కంఠ భరితంగా సాగింది. కైరుప్పులలో సంబరమే సమరంగా మారింది. రెండు వర్గాలుగా విడిపోయి గ్రామస్తులు ఒకరిపై ఒకరు విసురుకునే పిడకలు దట్టంగా కమ్మేసి దుమ్మురేపాయి. ఈ ప్రేమ సమరంలో దాదాపుగా 30మందికిపైగా స్వల్పగాయాలయ్యాయి. ఎప్పటిలాగనే దేవుళ్లకు సరిచెప్పడంతో ఈ తంతు ముగిసింది. గురువారం స్వామి,అమ్మవార్ల ఈ పిడకల ఉత్సవం సాగింది. ఆస్పరి మండల పరిధిలోని కైరుప్పల గ్రామంలో పిడకల సమరం(నుగ్గులాట) అశేషజనవాహిని మధ్య ప్రశాంతంగా జరిగింది. శ్రీ వీరభద్రస్వామి, కాళికాదేవి ఉత్సవాల్లో భాగంగా నుగ్గు(పిడక)లాట ఉత్కంఠభరితంగా సాగింది. ఉదయం పుప్పాలదొడ్డి, చెన్నంపల్లి, కైరుప్పల గ్రామ ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం పల్లకీలో దేవుని విగ్రహాలను గ్రామస్తులు తీసుకువచ్చారు. కాళికాదేవి తరుపున కొందరు వీరభద్రస్వామి వైపు మరికొందరు గ్రామస్థులు రెండు వర్గాలుగా విడిపోయి గ్రామ ప్రధాన రహదారిలో నుగ్గులాటకు సిద్ధమయ్యారు. మేళ,తాళాలు, తప్పెట్లు, మంది, మార్బలంతో వేటకొడవళ్లతో కారుమంచి గ్రామం నుంచి రెడ్డి వంశీకుల స్థానంలో గుర్రంపై నందికిషోర్‌రెడ్డి ఊరేగింపుగా కైరుప్పల గ్రామానికి 6గంటల ప్రాంతంలో వచ్చి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెనుదిరిగి వెళ్లారు. అనంతరం పిడకల సమరం ఎప్పుడెప్పుడా అని ప్రజలు ఎదురుచూశారు. ఉత్సవం కోసం ప్రత్యేకంగా తయారుచేసిన పిడకలను గ్రామస్థులు ఒకరి పై ఒకరు విసురుకున్నారు. పిడకల బారి నుండి తమను రక్షించుకుంటూ ఎదురుదాడి చేస్తూ ఈలలు, కేకలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఎట్టకేలకు దేవదేవుడైన శ్రీవీరభద్రస్వామి వైపు వర్గీయులు దేవున్ని గెలిపించుకున్నారు. ఈ పిడకల సమరం అరగంటసేపు సాగింది. ఇందులో 30మందికి పైగా స్వల్పగాయాలయ్యాయి. గాయాలపాలైన భక్తులు ఆలయానికి వెళ్లి కాల్చిన పిడకల బూడిదను గాయాలకు మందుగా పూసుకున్నారు. కాళికాదేవి, వీరభద్రస్వామిల మధ్య ప్రేమ కోసం తలెత్తిన వివాదమే ఈ పిడక(నుగ్గు)లాట ఉత్సవానికి కారణమైంది. అనాధిగా గ్రామస్తులు ఉగాది పర్వదినం పురస్కరించుకొని పిడకల సమరాన్ని సంబరంగా జరుపుకుంటున్నారు. వీరభద్రస్వామి ఉత్సవాల్లో భాగంగా పిడకల సమరం రోజున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని డిఎస్పీ వినోద్ కుమార్ ఆద్వర్యంలో ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్‌తో పాటు మరో నలుగురు ఎస్ఐలు,80మంది పోలీసులు బం దోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రాంప్ర సాద్, సర్పంచ్ తిమ్మక్క,ఎంపిటిసి చెన్నమలక్ష్మి,ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ బిటెక్ వీరభద్ర,చోళా మల్లికార్జున,వైసిపి నాయకులు లక్ష్మన్న,సొసైటీ డైరెక్టర్ రంగన్న,అంగడి వీరభద్ర,లక్ష్మన్న,మాజీ డైరెక్టర్ ఉరుకుందు,మాజీ సర్పంచ్ శరవన్న,నాయకులు శేషిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,మండల నాయకులు బాలకృష్ణ,బసవరాజు,రవీంద్ర, బంట్రోతు శీను,అంగడి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పా సండే ఎమ్మెల్యేనా...! కాదు మండే ఎమ్మెల్యే...

- ప్రతిపక్షాలు బోనని.... అధికార పక్షం కాదని....
- మాటల రాజకీయ మంటలు
- ఒకరిపై ఒకరు అరోపణలు, ప్రత్యారోపణలు

నంద్యాల, మార్చి 23, ప్రభాతవార్త: ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి గురించి బ్యాలెట్ బాక్స్‌ల్లో గోస్పాడు మండలానికి చెందిన ఓ పట్టభద్రుడు సండే ఎమ్మెల్యేను కాకుండా గెలిచే ఎమ్మెల్యేను నిలబెట్టాలని వైయస్ఆర్ ఆత్మసాక్షిగా ఓ అభిమాని బ్యాలెట్ బాక్స్‌ల్లో రాసిపడేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నంద్యాలకు చెందిన వైసీపీ నేతలు సండే ఎమ్మెల్యే కాదు మండే ఎమ్మెల్యే అని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. అయితే ప్రతిపక్షాలు టిడిపి చెందిన వారు నిజంగా మండే ఎమ్మెల్యేనే ఈయన హయాంలో ప్రజలు బాధలతో కాలిపోతున్నారు. అందుకే వైసీపీ ఓటరు కార్యకర్త ఈవిధంగా పేర్కొన్నారని వ్యాపారం మాత్రమే తెలిసిన వికేండ్ ఎమ్మెల్యే కరోనాలో ఏదో చేసినట్లు కలరింగ్ ఇచ్చారని, శిల్పా సేవా సమితి పేరుతో సేవలు, మార్కెట్ యార్డు రూంల రెంట్‌లో కొట్టేసిన డబ్బులత సేవలు చేశారని టిడిపి వారు అరోపిస్తున్నారు. నంద్యాల్లో టిడిపి హయాంలో 10 వేల టిడ్కో ఇళ్ళకు పునాది వేసింది ఏవరు, కుందూనది వెడెల్పు చేసింది ఏవరు బొమ్మలసత్రం బ్రిడ్జి నుంచి బైపాస్‌రోడ్డు నిర్మించింది ఏవరు, అయ్యలూరు మెట్ట నుంచి సుగాలి మెట్ట వరకు ఏవరి హయాంలో మంజూరైంది. నంద్యాల పట్టణ దాహార్తి తీర్చేందుకు అమృత్ పథకం ఏవరు తెచ్చారు, కుందూ నదిపై బ్రిడ్జి నిర్మాణం, శ్యామ్‌నగర్‌లో చామకాల్వపై వంతెన ఏవరు నిర్మించారు పట్టణ ప్రజలకు తెలుసని పట్టణంలో శాంతిభద్రతలు ఏవరి హయాంలో భాగమున్నాయో, ఏవరి హయాంలో శిరసాల కుటుంబం, సలాం కుటుంబం, ఆత్మహత్యలు చేసుకున్నాయో, నడిరోడ్డులో డాక్టరు, లాయర్, జర్నలిస్టు, పోలీస్ హత్యలు ఎలా జరిగాయో టిడిపి నాయకులు మాజీ మంత్రి అఖీల ప్రియ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనంద రెడ్డి, మాజీ మంత్రి ఫరూక్‌లు ప్రశ్నిస్తున్నారు. ప్రముఖ టివి చానల్స్‌లో సండే ఎమ్మెల్యేపై పుంకాలు పుంకాలుగా కథలు రావడం విశేషం. మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన శిల్పా మొదటి సంవత్సర కాలంలో అందరికి అందుబాటులో ఉండేవారని ఏవరు ఫోన్లుచేసినా సమస్యలు విని పరిష్కరించేవాడని, ప్రస్తుతం నెలకు ఒకటిరెండుసార్లు మాత్రమే వీకెండ్ ఎమ్మెల్యేగా వచ్చి పోతున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సమస్యపై ఫోన్‌చేస్తే ఫోన్ లిఫ్ట్‌చేయని దాఖలాలున్నాయని ఎమ్మెల్యే ఫోన్ బుక్‌లో సేవ్ అయిన నంబర్ల నుంచే ఫోన్‌చేస్తేనే లిఫ్ట్ చేస్తారన్న అపవాదు ఉన్నట్లు మీడియాలో కథలు వినిపిస్తున్నాయి. గోస్పాడు ప్రాంతం శిల్పాకు మంచి పట్టున్నప్పటికి ఆ ప్రాంతం నుంచే సండే ఎమ్మెల్యే పేరుతో వచ్చిన ఉత్తరం టిడిపి నాయకులే రాయించి వేశారన్న అరోపణలు వైసీపీ పేర్కొంటుంది. వైసీపీలో కేంద్ర పాలక మండలి నిర్వాహకులుగా ఉన్న మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో లీగల్‌సెల్ జిల్లా మాజీ అధ్యక్షుల తాతిరెడ్డి తులసిరెడ్డితో వచ్చిన విభేదాల కారణంగా పట్టణంలో కొంత పట్టుకోల్పోతున్నారన్న అనుమానాలు కొందరు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. శిల్పా తిరిగి తన పట్టు నిలుపుకునేందుకు తిరిగి ప్రయత్నాలు ప్రారంభించినట్లు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుకోసం ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

శ్రీశైలంలో ముగిసిన ఉగాది మహోత్సవాలు

శ్రీశైలంప్రాజెక్టు,మార్చి23,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఈ నెల 19 నుండి 23 వ తేది వరకు ఐదు రోజులపాటు జరిగిన ఉగాది మహోత్సవాలు గరువారం నాటితో పూర్ణహుతి-అవబృధం-త్రిశూల స్నానంతో ముగిసాయి.చివరగా శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి.యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడింది.తరువాత యాగపూర్ణాహుతి,వసంతోత్సవం,అవబృధం కార్యక్రమాలు జరిపించబడ్డాయి. **పూర్ణాహుతి:-**పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగందద్రవ్యాలు,ముత్యం,పగడం,నూతన వస్త్రాలు,మొదలైన వాటిని ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగకార్యక్రమాన్ని ముగించారు. **వసంతోత్సవం:-**పూర్ణాహుతి తరువాత వసంతోత్సవం జరిపించబడింది.ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు(అధ్యాపక)వసంతాన్ని(పసుపు, సున్నం,సుంగదద్రవ్యాలు,కలిపిన మంత్రపూరిత జలం)సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. **అవబృధం-త్రిశూలస్నానం:-**చండీశ్వరస్వామివారికి మల్లికాగుండం వద్ద అవబృధం ఆ తరువాత త్రిశూలస్నానం కార్యక్రమాలు నిర్వహించారు.తరువాత చండీశ్వరునికి అవబృధం జరిపించబడింది.త్రిశూలస్నానం మల్లికాగుండంలో త్రిశూలస్నానం కార్యక్రమం జరిపించబడింది.అదే విధంగా మల్లికాగుండ జలాన్ని తలపై ప్రోక్షించుకోవడం వలన పాపాలన్ని నశించి శ్రేయస్సు కలుగుతుందని చెబుతారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమఠం విరూపాక్షయ్య స్వామి,మండలి ప్రత్యేక ఆహ్వానితులు తన్నిరు ధర్మరాజు,అర్చకస్వాములు ,వేదపండింతులు,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాపి...చెట్టుకు కట్టేసి
ఇనుపరాడ్లతో మతిస్థిమితిలేని యువకుడిపై దాడి

జూపాడుబంగ్లా,మార్చి 23 ప్రభాతవార్త : సరదాగా మద్యం తాగుదామని ఓ మతిస్థిమితంలేని వ్యక్తిని తీసుకెళ్లి పుల్‌గా మద్యం తాపిన అనంతరం సెల్‌ఫోన్ దొంగిలించాడనే నెపంతో చెట్టు కట్టేసి విచ్చక్షణా రహితంగా ఇనుపరాడ్లతో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూపాడుబంగా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని వడ్డె శివక కృష్ణను అదే గ్రామానికి చెందిన మాల శివ అలియాస్ ద్యాని,దేవలు మంగళవారం రాత్రి కెసి కానాల్ కట్టపైకి తీసుకెళ్లి పుల్‌గా మద్యం తాపారు. ఈ క్రమంలో దేవ సెల్ ఫోన్ శివకృష్ణ దొంగిలించాడే అనుమానంతో సమీపంలోని చెట్టుకు కట్టేసి రాత్రి 12 గంటల నుండి బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు వరకు ఇనుపరాడ్లతో విచ్చక్షణా రహితంగా చితకబాదారు. దీంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్న శివక కృష్ణను కెసి కెనాల్‌లోకి తోచే ప్రయత్నం చేస్తుండగా అటుగా బహిర్భూమి కోసం వస్తున్న మహిళను చూసి మాల శివ, దేవ,మరో వ్యక్తి పరాయారు. ఈ ఘటన తెలుసుకున్న గ్రామస్థులు శివక కృష్ణపై దాడికి పాల్పడిన వారిని ప్రశ్నించే ప్రయత్నం చేస్తుడంగా మాల శివ, దేవాల కుటీంబీకులు రెచ్చిపోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ విషయం పై పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికి వారు స్పందించలేదని గ్రామస్థులు ఆరోపించారు. ఈ సమాచారం తెలుసుకున్న విలేకర్లు బాధితుని దగ్గరకు వెళ్లడంతో పోలీసులు గ్రామానికి చేరుకుని ఉద్రిక్తత పరిస్థితిని అదుపు చేశారు. దీంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. శివక కృష్ణను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాదితిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆస్పపత్రి వర్గాలు తెలిపాయి. ఈ సంఘటనపై గురువారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా ఉగాది పర్వదిన సంబరాలు

కర్నూలు విద్య, మార్చి 23, ప్రభాతవార్త: ఉగాది పర్వదిన శుభసందర్భాన్ని పురష్కరించుకొని పట్టణంలోని స్థానిక రెడియోస్టేషన్ దగ్గరలో వున్న రేణుక యల్లమ్మగుడి వద్ద ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజలందరికి సకల సుఖాలు చేరాలని కోరుతూ ఈవీకర్ సెక్షన్‌కాలనీ వాసులు వేడుకలు నిర్వహించారు. గుడి నిర్వాహకులు వుశేనమ్మ, చంద్ర, కృష్ణ, వుశేనయ్య, అంజయ్య, బుజ్జి శివమ్మలు మాట్లాడుతూ యల్లమ్మదేవత దయ వల్ల భక్తాదులందరికి ఈసంవత్సరం మేలు చేకూర్చాలని అకాంక్షించారు. భక్తులు యల్లమ్మదేవతను పూజించి ఆమె కృపకు పాత్రులు కావాలని కోరారు. వచ్చిన భక్తులందరికి తీర్థప్రసాదాల వితరణ కార్య క్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహానందీశ్వరుని సన్నిధిలో డిఐజి దంపతులు

మహానంది, మార్చి23, ప్రభాతవార్త: ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం అక్టోఫస్ డిఐజి రాజశేఖర్ బాబు కుటుంబ సమే తంగా గురువారం వచ్చారు. ఆలయ దర్శనా నికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వా గతం పలికారు. అనంతరం స్వామి అమ్మవాండ్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో రూరల్ సిఐ రవీంద్ర, మహానంది ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కన్నడ నటులు

మంత్రాలయం,మార్చి 23,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కన్నడ హీరో దర్శన్,నటులు తుగుదీప,సృజన్ లోకేష్‌లు గురువారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారంముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సాయి జన్మదిన వేడుకలు

ఆదోని,మార్చి 23,ప్రభాతవార్త : నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా అభయాంజనేయస్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత,డైరెక్టర్ రేణుక,శ్రీలక్ష్మి,వైసిపి పట్టణ అధ్యక్షులు దేవాలు 108టెంకాయలు కొట్టి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు జరిపించారు. యువనేత,ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ జయమనోజ్ రెడ్డి పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి కార్యకర్తలందరికి పంచారు. మత పెద్దలు ఎమ్మెల్యే సాయి ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో రోగులకు అన్నదానం చేయడం జరిగింది. అనంతరం జయమనోజ్‌రెడ్డి మాట్లాడుతూ మా నాన్న రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం చేశారన్నారు. నాన్న బాటలోనే నేను కూడా కార్యకర్తలు,ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. అలాగే పార్టీ ప్రతిష్టకు కట్టుబడి ఉంటానని కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ భాష,వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప,వైసిపి నాయకులు చంద్రకాంత్‌రెడ్డి,డిస్టిక్ వక్ఫ్‌బోర్డు చైర్మన్ నియాజ్,అహ్మద్ స్టేట్ డైరెక్టర్ హమాద్ భాష,మహిళలు శ్రీలక్ష్మి, జులేఖ,శోబలత, ఫర్వాద్, భాను,శ్రీదేవి,కౌన్సిలర్స్ రాజేశ్వర్‌రెడ్డి,రఘునాథ్‌రెడ్డి, తాయన్న, చంద్రశేఖర్‌రెడ్డి,నరసింహులు,ఎంఎంజి గౌస్, మధుసూదన్ శర్మ, సన్నీ,శ్రీనివాసరెడ్డి,ప్రసాద్,రాజు,మల్లికార్జున,రంగస్వామి,సూరి, రమేష్ ,ఎరుకుల వెంకటేష్,బాలు,రైల్వే ఈరన్న,దానం శీను తదితరులు పాల్గొన్నారు.

పొట్టేళ్ల విజేతకు నగదును
అందజేసిన సర్పంచ్

మిడుతూరు, మార్చి23, ప్రభాతవార్త ; మండలం లోని పైపాలెం గ్రామంలో ఉగాది పండగ సందర్భంగా వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఏర్పాటు చేసిన పొట్టేళ్ల పోటీల్లో మొదటి బహుమతిని సొంతం చేసుకున్న ఎంబాబురాజుకు రూ.10,116 నగదును గ్రామ సర్పంచ్ రామ చంద్రుడు అందజేశారు. అలాగే ఈ పోటీల్లో రెండవ, మూడవ విజేతలుగా నిలిచిన లక్షా మపురం షేక్షావలికి రూ.6,116, దామగట్ల వరుణ్ మోహిద్దీన్‌కు రూ.4,116 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మారుతిశంకర్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మర్రి రామేశ్వరుడు, వెంకటేశ్వర్లు, శేఖర్‌నాయుడు, శ్రీరామ్, రవి, హరి, సద్దాం, తలారి రాముడు, మెంబర్లు పాల్గొన్నారు.